క్లుప్తంగా

అంబేడ్కర్ విగ్రహావిష్కరణపై విస్తృత ప్రచారం



భీమవరంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అధికారులు

భీమవరం: జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యాన భీమవరంలో గురువారం జనభారీదారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రకాశం చౌక్, అంబేడ్కర్ సెంటర్లలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి డాక్టర్ కె.మురళీకృష్ణ మాట్లాడుతూ ఈనెల 19న విజయవాడలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో భాగంగా జనభారీదారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భీమవరం పశువైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.సుధీర్‌బాబు, డాక్టర్ జి.కుమార్ రాజు, జావర్ హుస్సేన్, కేసీ రాజు, ఎస్.భాస్కరరావు, ఎం.రమేష్‌బాబు పాల్గొన్నారు.

రీ యూనియన్ ఆధ్వర్యాన క్రికెట్ పోటీలు



డీఎన్నార్ కళాశాల ఆవరణలో జరుగుతున్న క్రికెట్ పోటీలు

భీమవరం: సంక్రాంతి సందర్భంగా భీమవరం 1980 రీ యూనియన్ ఆధ్వర్యాన మూడు రోజులపాటు నిర్వహించే క్రికెట్ టోర్నీ స్థానిక డీఎన్నార్ కళాశాల గన్నాబత్తుల క్రీడా ప్రాంగణంలో గురువారం ప్రారంభమైంది. మొదటి మ్యాచ్ డీఎన్నార్ లెవెన్స్ వర్సెస్ బీసీసీ లెవెన్స్ మధ్య జరగగా, బీసీసీ లెవెన్స్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. డీఎన్నార్ లెవెన్స్ బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 126 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయింది. అనంతరం బీసీసీ లెవెల్స్ జట్టు 19.4 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 127 చేసి విజయం సాధించింది. బీసీసీ లెవెన్స్ జట్టు తరఫున గ్రంధి బాబులు 56పరుగులు చేయగా, వీసీవీ అయ్యప్ప మూడు వికెట్లు తీయడమే గాకుండా చివరి 3 బంతుల్లో నాలుగు పరుగులు అవసరం కాగా ఫోర్‌కొట్టి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ఉండ్రమట్లకు గౌరవ డాక్టరేట్



సాంబశివరావు, ధ్యానరత్న, ఆకివీడు

ఆకివీడు: ధ్యాన గురువుగా పేరొందిన ధాన్యరత్న ఉండ్రమట్ల సాంబశివరావుకు గౌరవ డాక్టరేట్ లభించింది. ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లోని గ్రీన్‌ల్యాండ్స్ వద్ద జరిగే యునైటెడ్ థియోలాజికల్ రీచర్చి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేయనుందని సాంబశివరావు గురువారం విలేకర్లకు తెలిపారు. గత 40 ఏళ్లుగా ధ్యాన బోధనలు చేస్తూ పిరమిడ్ స్పిరిచ్యువల్ జిల్లా ప్రతినిధిగా కొనసాగుతోన్న తనకు డాక్టరేట్ లభించడం సంతోషంగా ఉందని చెప్పారు.

సాహితీవేత్త పెంకికి సత్కారం



విజయ్‌కుమార్‌ను సత్కరిస్తున్న సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి

ఆకివీడు: సాహిత్యం, సాంప్రదాయం భారతీయ సంస్కృతికి రెండు కళ్ల లాంటివని ప్రముఖ సాహితీవేత్త, ఉపాధ్యాయులు పెంకి విజయ్‌కుమార్ అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా గురువారం ఏలూరులో రాష్ట్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సాహిత్య సంక్రాంతి సంబరాలు వైభవోపేతంగా జరిగాయని ఆయన స్థానికంగా విలేకర్లకు తెలిపారు. రాష్ట్రంలో పేరుగాంచిన సాహితీ ప్రముఖులు, కవులు, పండితులను అకాడమీ సత్కరించిందని చెప్పారు. అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీ లక్ష్మి చేతుల మీదుగా తనను సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. సాహితీవేత్తలకు, పండితులకు ఎక్కడ గౌరవం లభిస్తుందో అక్కడ సిరి సంపదలు, సుఖ సంతోషాలు ఏర్పడతాయని పెంకి చెప్పారు.

ఉమా భీమేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం

కాళ్ల: మండలంలోని కలవపూడి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ ఉమా భీమేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. పనులను గురువారం వారు పరిశీలించారు. కలవపూడి, మోడి, పల్లిపాలెం గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల్లో ఎంతో చరిత్రాత్మక కలిగిన ఈ దేవాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో గ్రామస్తులు, దాతలు సహకారంతో ఆలయ పునర్నిర్మాణం చేస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

రోడ్ల అభివృద్ధికి పటిష్ట చర్యలు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



అనాకోడేరులో సీసీ, బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: భీమవరం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. భీమవరం మండలంలోని అనాకోడేరు గ్రామంలో గురువారం ఆయన రూ.3 కోట్లతో ఆదిత్య కళాశాల నుంచి కొమరాడ, అనాకోడేరు వరకు చేపట్టే సీసీ, బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి రోడ్డు అభివృద్ధి చేస్తున్నామన్నారు. భీమవరం నుంచి లోసరి వరకు రూ.7 కోట్లతో నిర్మించే పనులు త్వరలో మొదలుపెడతామన్నారు. మిగిలిన రోడ్ల పనులు కొన్ని జరుగుతున్నాయని, మరికొన్ని రోడ్లను సంక్రాంతి తరువాత ప్రారంభించనున్నట్లు తెలిపారు. కొన్ని రోడ్లకు సంబంధించి ప్యాచ్ వర్క్‌లు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో అన్ని రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఎఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఆర్‌అండ్‌బీ ఈఈ లోకేశ్వరరావు, డీఈ రామరాజు, తహసీల్దార్ వై.రవికుమార్, సర్పంచ్ జుత్తిగ కనకదుర్గ వర ప్రసాద్, ఎంపీటీసీ మైనపు వెంకటేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ అల్లూరి రవికుమార్ రాజు, నంబూరి వెంకట కృష్ణంరాజు, యర్రంశెట్టి కృష్ణమూర్తి, పెచ్చెట్టి సత్యనారాయణ, తానింకి బంగారయ్య, చినిమిల్లి వెంకట్రాయుడు, చినిమిల్లి నాగన్న, కొట్టి కుటుంబరావు, జవ్వాది గణేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు సీఎం జగన్ కృషి



పెద అమిరంలో పాలాభిషేకం చేస్తున్న పీవీఎల్ నర్సింహరాజు

కాళ్ల: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు స్పష్టం చేశారు. విజయవాడలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణకు నియోజకవర్గంలో నుంచి పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ శ్రేణులు తరలి వెళ్లి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాళ్ల మండలం పెద అమిరంలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పీవీఎల్ మాట్లాడారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. వచ్చే ఎన్నికల్లో ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగరవేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఉండి ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్లు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పళ్లెం అరుణ్ కుమారి, కె.అనిత, కటిక శ్రీదేవి, సునీత, పెద కాపవరం, యండగండి, సిద్దాపురం, శృంగవృక్షం సర్పంచులు ఊసల బేబీ, జి.కృష్ణమూర్తి, సీహెచ్ చిట్టిబాబు, జంగం సూరిబాబు, గుర్రం బెనహర్, బిరుదుగడ్డ రమేష్ బాబు, జి.ధనరాజు, జహంగీర్, కమతం బెనర్జీ, జి.సుందర్‌కుమార్, అంబటి రమేష్, కరుణాకరన్, గులిపల్లి అచ్చారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి చెరువు ప్రక్షాళన

ఉండి: వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి చెరువు ప్రక్షాళన పనులు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ సూరవరపు కనకదుర్గ తెలిపారు. గురువారం సర్పంచ్‌తో పాటు ఎంపీటీసీ ముప్పలూరి సువర్ణ లక్ష్మి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ కూలీల సహకారంతో చెరువు చుట్టూ, గట్లపైనా, పరిసరాల్లోనూ ఉండే చెత్తాచెదారం తొలగింపు, చెరువులో నాచు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టి తాగునీటి చెరువును పరిశుభ్రం చేశామన్నారు. రాబోయే వేసవి నాటికి చెరువులోని నీరు పరిశుభ్రంగా నిలువ ఉండేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజారోగ్య సంరక్షణలో భాగంగా పరిశుభ్రమైన మంచినీటిని అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వారు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జేవీటీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

యువతలో చైతన్యం రావాలి

భీమవరం: స్వామి వివేకానందుని స్ఫూర్తిగా యువతలో చైతన్యం రావాలని భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన అన్నారు. జాతీయ యువజనోత్సవాలు సందర్భంగా గురువారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన నిర్వహించిన మేలుకొలుపు సభలో ఆమె మాట్లాడారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీకాంతం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కాకుమాని శ్రీనివాసరావు, ధనుంజయ, అమూల్యరావు, ఉమామహేశ్వరి, నర్సింహరావు, భువనేశ్వరి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు మహిళలు అండగా నిలవాలి



భీమవరం 9వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

భీమవరం(ప్రకాశం చౌక్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలు అండగా నిలిచి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి అన్నారు. గురువారం స్థానిక 9వ వార్డులో వేండ్ర విజయదుర్గ ఆధ్వర్యాన 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం జరిగింది. ముందుగా వార్డులో ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో వెంకటస్వామి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలు, పేదల పక్షపాతిగా తన పాలనలో వారికి ఎంతో మేలు చేశారన్నారు. మహిళలు జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసుకుంటే రాజకీయ, ఉపాధి రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతారన్నారు. పేదలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుడూరి ఉమాబాల, పట్టణ అధ్యక్షుడు తోట భోగాయ్య, నాయకులు కోడే యుగంధర్, చెల్లబోయిన సూర్యప్రకాష్, మానేపల్లి నాగన్నబాబు, గంటా సుందర్ కుమార్, నల్లం రాంబాబు, పాలవెలి మంగ, అల్లూరి నాగవల్లీ, పెన్మాడ శ్రీను, పాలపర్తి జోనా, ఉద్దరాజు రామకృష్ణ వర్మ, ముల్లి నరసింహమూర్తి, కానుబోయిన వెంకటరమణ, పెన్మాడ శ్రీను, గాదిరాజు రామరాజు, బడుగు అశోక్, ముళ్ళు నరసింహమూర్తి, తుళ్లూరు చంటి, మెట్ట మురళి, పిల్లి ముసలయ్య, వేండ్ర జయరాం, సందమూరి ఆంజనేయులు, పెన్మాడ శ్రీను, చెల్లంకి గిరి, స్వామి, బొత్స ధర్మ, సర్వేపల్లి శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు అయోధ్య రాముని అక్షింతలు

భీమవరం(ప్రకాశం చౌక్): జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డికి గురువారం కలెక్టరేట్ విశ్వ హిందూ పరిషత్ నాయకులు అయోధ్య రాముని అక్షింతలు అందజేశారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం పురస్కరించుకుని శ్రీరాముని పూజా అక్షింతలు దేశ వ్యాప్తంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి, చెట్లపల్లి జగన్‌మోహన్, నోరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

వీరవాసరం: వీరవాసరం పోలీస్ స్టేషన్‌ను గురువారం రాత్రి భీమవరం డీఎస్పీ బి.శ్రీనాథ్ ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు, డ్యూటీ చార్టు పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట సీఐ సత్యకిషోర్, ఎస్సై పి.రమేష్ ఉన్నారు.

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి



పీచుపాలెంలో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

నరసాపురం: పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు సూచించారు. గురువారం ఆయన పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. 8వ వార్డులో జరుగుతున్న శ్మశానవాటిక పనులు, పీచుపాలెంలో జరుగుతున్న మంచినీటి ట్యాంకు పనులను పరిశీలించారు. పనుల పరోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అదే సందర్భంలో పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు. టెండర్లు పూర్తి చేసుకుని ఇంకా మొదలు పెట్టని పనులు ఉంటే వెంటనే ప్రారంభించాలని చెప్పారు. ఇక సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకుని పట్టణంలో అన్ని వార్డుల్లో పారిశుధ్యం మరింత మెరుగ్గా నిర్వహించాలని చెప్పారు. వీధి దీపాల నిర్వహణలో లోపాలు ఉంటే సరిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తిగా జగనన్న పాలన

పెనుమంట్ర: అంబేడ్కర్ స్ఫూర్తిగా రాష్ట్రంలో జగనన్న సామాజిక న్యాయపాలన సాగుతోందని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అన్నారు. గురువారం పెనుమంట్ర మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన సామాజిక సమతా సంకల్పం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం సంతకాలు సేకరించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఈది అనిత ప్రవీణ్, ఓడూరు సర్పంచ్ బుర్రా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో సంక్రాంతి సంబరాలు



భీమవరం డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాలలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు



పెద కాపవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో కోలాట నృత్యం చేస్తున్న చిన్నారులు

ఆకివీడు: మండలంలోని పెద కాపవరం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి సంబంరాల్లో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో బుధవారం అత్యంత ఆనందోత్సాహాలతో సంబరాలు జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు సంబరాల్లో పాల్గొన్నారు. నృత్య ప్రదర్శనలు, కోలాటం, గొబ్బెమ్మలు, బొమ్మల కొలువు, గంగిరెద్దులతో నృత్యాలు, ఆశీర్వాదాలు పొందారు. పిండి వంటలతో విందారగించారు.

డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాలలో..

భీమవరం: భీమవరం డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు సందడిగా జరిగాయి. విద్యార్థులకు ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించి భోగి మంటలు వేసి సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు), ఉపాధ్యక్షుడు గోకరాజు పాండు రంగరాజు మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా కళాశాల యాజమాన్యం ఆధ్వర్యాన విద్యార్థులకు అన్ని పండగల విశిష్టతను తెలియజేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అంజన్ కుమార్, చెరుకువాడ రంగసాయి, కె.శిరీష, వి.ప్రవీణ్ పాల్గొన్నారు.

వేగంగా ఆలయాల నిర్మాణం



చెరుకువాడలో ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ సాంబశివరావు తదితరులు

ఉండి: మండలంలోని చెరుకువాడలో రూ.2 కోట్లతో చెన్నమల్లేశ్వరస్వామి, విష్ణువు ఆలయాలు వేగంగా నిర్మాణం జరుగుతున్నాయి. దేవాదాయశాఖ నుంచి రూ.కోటి, గ్రామస్థుల విరాళాలు రూ.కోటితో నిర్మాణం ప్రారంభించిన అతి కొద్ది కాలంలోనే దేవాలయ నిర్మాణాలు పూర్తి కావస్తుండటంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం గ్రామ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొండవేటి సాంబశివరావు (శివయ్య) ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవలో గ్రామప్రజలు తరిస్తున్నారని అన్నారు.ఇప్పటికే 80శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు.వచ్చే నెల ఫిబ్రవరిలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించేదుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నడింపల్లి కృష్ణంరాజు, సూరగాని బాబూరావు, సీహెచ్ ప్రసాద్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

కాళ్లకూరులో ఆకట్టుకున్న కుడారై



కుడారై పూజ సందర్భంగా వివిధ ఆకృతుల్లో అలంకరణ



పుష్పాలంకరణలో వేంకటేశ్వరస్వామి

కాళ్ల: మండలంలోని కాళ్లకూరులో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ధర్మాసం ఉత్సవాల్లో భాగంగా గురువారం కుడారై పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కుడారై అక్కరసు(పాయసం) ప్రసాదాన్ని తయారు చేసి 1300 గిన్నెలతో స్వామి, అమ్మవార్లకు నివేదించారు. అనంతరం ఆలయం అర్చకులు పంచరాత్ర ఆగమం శ్రీ వైష్ణవ సంప్రదాయంలో పాశురాలను చదివారు. ఆలయంలో భీమవరం పద్మావతి వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ చిన్నారుల కోలాట ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఏర్పాట్లను దేవస్థానం ఈఓ మోకా అరుణ్ కుమార్ పర్యవేక్షించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని బంగారుగూడెం గ్రామానికి చెందిన దూలపల్లి వెంకట దుర్గాప్రసాద్ వెన్నుముక ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ సందర్భంగా మంజూరైన రూ.2.20లక్షల చెక్కును గురువారం తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో దుర్గాప్రసాద్ తండ్రి శ్రీనివాస్‌కు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వైద్యానికి సైతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందజేస్తున్నారన్నారు.

ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో తనిఖీలు



మాముదూరు సొసైటీలో రికార్డులను తనిఖీ చేస్తున్న ఏడీఏ పి.మురళీకృష్ణ

పెనుమంట్ర: ఎరువులు, పురుగుమందుల దుకాణదారులు మోసాలకు పాల్పడితే లైసెన్సులు రద్దు చేసి, తగిన చర్యలు తీసుకుంటామని తాడేపల్లిగూడెం అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.మురళీకృష్ణ హెచ్చరించారు. గురువారం ఆయన పెనుమంట్ర మండలంలో ఆలమూరు. మల్లిపూడి, నత్తారామేశ్వరం, మాముదూరు గ్రామాల్లో ఎరువులు, పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణదారులు స్టాకు రిజిష్టర్‌లు, ఈ-పాస్ మిషన్లు, సక్రమంగా ఉంచుకోవాలని, రైతులకు ఎమ్మార్పీ ధరలకే విక్రయిస్తూ బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆయన సూచించారు. దుకాణదారులు అక్రమాలకు పాల్పడితే అమ్మకాలు నిలిపివేస్తామని, ప్రతి ఒక్కరూ దుకాణాల్లో ఓ ఫారంలు, పీసీలు కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాముదూరు సహకార సంఘంలో ఓ ఫారం లేకుండా ఇఫ్‌కో కంపెనీకి చెందిన లిక్విడ్ యూరియా అమ్మకాలను నిలిపి వేయించారు. కంపెనీ నుంచి ఓ ఫారం తెచ్చిన అనంతరమే అమ్మకాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఏవోలు వై.రాఘవేంద్రరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉత్కంఠగా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు



ఉండి: చెరుకువాడలో హోరాహోరీగా తలపడుతున్న కబడ్డీ క్రీడాకారులు



వీరవాసరం: ఎంఆర్‌కే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలు

ఉండి: 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీలు మండలంలో ఉత్కంఠగా సాగుతున్నాయి. చెరుకువాడలో కబడ్డీ, ఉండిలో క్రికెట్ పోటీలతో సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొంది. ఉండిలో క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు జరుగుతుండగా, చెరుకువాడలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు ముగిసాయి. కబడ్డీ విజేతలుగా ఎన్నార్పీ అగ్రహారం పురుషులు, మహిళా జట్లు నిలిచాయి. గురువారం చెరుకువాడ జెడ్పీ హైస్కూల్ గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్ పోటీల్లో ముందుగా పురుషుల జట్లు ఎన్నార్పీ అగ్రహారం, మహదేవపట్నం 2 జట్లు తలపడగా, ఎన్నార్పీ అగ్రహారం జట్టు 46–18 తేడాతో విజయం సాధించింది. అనంతరం జరిగిన మహిళల ఫైనల్ పోటీల్లో ఎన్నార్పీ అగ్రహారం జట్టు ఉండి సచివాలయం 4 జట్టుతో తలపడగా, 28–7 స్కోరుతో విజయం సాధించింది. విజయం సాధించిన జట్టు సభ్యులకు అధికారులు అభినందనలు తెలిపారు. మండల విజేతలైన వారు నియోజకవర్గస్థాయి పోటీలకు అర్హులవుతారని ఇన్‌చార్జ్ ఎంపీడీవో కె.కొండలరావు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఇన్‌చార్జ్ ఈవోపీఆర్‌డీ కె.గోపాలకృష్ణ, పీడీ రామకృష్ణంరాజు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రను సద్వినియోగం చేసుకోండి

వీరవాసరం: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి బి సుజాతారాణి అన్నారు. వీరవాసరం ఎంఆర్‌కే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామ సచివాలయ స్థాయిలో విజేతలైన క్రీడాకారులకు మండల స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, క్రికెట్, బాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి ఆణిముత్యాలను తయారు చేయడమే ఈ క్రీడల ముఖ్య లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె జ్యోతి, గ్రామ సర్పంచ్ చికిలే మంగతాయారు, ఏఎంసీ డైరెక్టర్ ఎం కాశి, పీడీలు శ్రీనివాసరావు, వాసు, రాజు తదితరులు పాల్గొన్నారు.